వారపత్రిక పై పాఠకుల దృష్టి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-09-2025,శనివారం

# ఐజ్వాల్ కు చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోదీ



.బైరాబీగేజ్ ప్రాజెక్టును వర్చువల్ గా ప్రారంభించారు

.51.38 కి.మీ పొడవైన ఈ రైల్వే లైన్ 45 భారీ సొరంగాలు, 153 బ్రిడ్జిలను కలిగి ఉంది

.ఈ ప్రాజెక్టును రూ 8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. >>2



# అంగన్‌వాడీ కేంద్రంలో 4,687 పోస్టులు

**విజయవాడ,సెప్టెంబర్13:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీ సేవలను మరింతమెరుగుపరచడానికి కీలక నిర్ణయం తీసుకుంది.మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో,రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పూర్తి స్థాయి కేంద్రాలుగా మారిన అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల నియామకానికి అనుమతి మంజూరైంది.4,687 సహాయకుల నియామకానికి పచ్చజెండా సమీప కాలంలో 4,687 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ (పూర్తిస్థాయి) కేంద్రాలుగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ కేంద్రాల్లో సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు,ప్రతి కేంద్రానికి ఒక సహాయకురాలిని నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు 4,687 కొత్త పోస్టులను సృష్టిస్తూ, భర్తీ ప్రక్రియను త్వరలో ప్రారంభించాలని శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.నియామక అర్హతలు మరియు ప్రక్రియ ఈ పోస్టుల భర్తీకి పదో తరగతి విద్యార్హతను ప్రాథమిక అర్హతగా నిర్ణయించే అవకాశముంది. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలను మహిళా,శిశు సంక్షేమ శాఖ త్వరలో అధికారికంగా ప్రకటించనుంది.ఇందుద్వారా అర్హతకలిగిన మహిళలకు ఉపాధిఅవకాశాలుపెరగనున్నాయి. మినీకార్యకర్తలకు పదోన్నతులు,గౌరవవేతనం పెంపు ఇక ఇప్పటికే అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల్లో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం గొప్ప శుభవార్త అందించింది. పదో తరగతి >>2

# నేడు గ్రూప్2 మూడో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్



**హైదరాబాద్,సెప్టెంబర్13:**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పోస్టులకు సంబంధించి అభ్యర్థులకు మరో ముఖ్యమైన అప్‌డేట్ ఇచ్చింది. 783 గ్రూప్2 పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా మూడో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలను కమిషన్ ప్రకటించింది. ఈ ప్రక్రియ హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న సురవరం ప్రతాప్రెడ్డి యూనివర్సిటీలో ఈరోజు ఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభం కానుంది. అర్హత సాధించి, వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థులు తమ పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని సూచించింది.పెండింగ్ పత్రాలకు చివరి గడువు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు ఏవైనా పత్రాలు సమర్పించాల్సి ఉంటే, వాటిని సెప్టెంబర్ 15వ తేదీన సమర్పించేందుకు అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అభ్యర్థులకు ఉపశమనం కలిగించే అంశం. పూర్తి పత్రాలు లేని కారణంగా వెరిఫికేషన్ ఆగిపోకుండా, గడువు లోపల వాటిని సమర్పించేందుకు ఈ అవకాశం ఉపయోగపడుతుంది.ఇది అభ్యర్థులకు కొంత సమయం ఇచ్చి, ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు సహాయపడుతుంది.వెరిఫికేషన్ వివరాలుసర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల వివరాలను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ వివరాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వెళ్లే ముందు తమ పత్రాలన్నింటినీ సిద్ధం చేసుకోవడం,వెబ్‌సైట్‌లో ఇచ్చిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పరిశీలించడం చాలా ముఖ్యం. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత త్వరలోనే తుది ఎంపిక ప్రక్రియ చేపట్టి, అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు.



# ఈరోజు బంగారం వెండి రేట్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12:**నేపాల్ రాజకీయచరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.జస్టిస్ సుశీల కర్కి శుక్రవారం తాత్కాలిక ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.దేశ అధ్యక్షుడు రామ చంద్ర పౌడెల్ ఆమెను పదవిలోకి ప్రమాణం చేయించారు.దీంతో నేపాల్‌లో ప్రధాని పదవిని చేపట్టిన తొలిమహిళగా ఆమె చరిత్రసృష్టించారు. ఈఘట్టం దేశవ్యాప్తంగా చర్చ నీయాంశమైంది. ఇప్పటి వరకు పురుషుల ఆధిపత్యం కొనసాగిన నేపాల్ రాజకీయాల్లో సుశీల కర్కి కొత్త దారిని చూపించారు.తాత్కాలిక ప్రధానిగా ఆమె ఎంపిక కావడం మహిళా సాధికారతకు పెద్ద విజయంగా భావిస్తున్నారు.మహిళలకు ఇదిగొప్ప గౌరవమని, కొత్త ఆశలు రేకెత్తించిందని సామాన్య బంగారం, వెండిధరలు వరుసగా పెరుగుతూనే ఉన్నాయి. ఆర్థిక అంశాలు,జియోపొలిటికల్ ఉద్రిక్తతలు వీటికి మద్దతు ఇస్తున్నాయి.13/09/2025) ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం 42 పెరిగితే, వెండి 48 పెరిగింది.శ్రీలో బంగారం ధర కొత్త రికార్డు స్థాయిలో 1,09,840 (10 గ్రాములకు) చేరింది.వెండి కూడా బలంగాపరిగెత్తి1,29,392 (కిలోకు) గరిష్టానికి చేరింది.శుక్రవారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో బంగారం1,09,356 వద్ద, వెండి1,28,840 వద్ద ముగిశాయి.దీంతో గోల్డ్ సిల్వర్ రేషియో సుమారు 85కు చేరింది, అంటే పెట్టుబడిదారులు బంగారం కొనాలి? లేక వెండి పై దృష్టి పెట్టాలా ?అన ప్రశ్నలు వస్తున్నాయి. నిపుణుల వ్యాఖ్యలు సుగంధా సచ్దే బంగారం ధరలువరుసగా నాలుగోవారం కూడా పెరుగుతున్నాయి.ఈసారి 1.5లాభంతో కొత్త గరిష్టాన్ని తాకాయి.ఆర్థిక డేటా బలహీనత, సెంట్రల్ బ్యాంకుల సాఫ్ట్ పాలసీలు,జియోపొలిటికల్ ఉద్రిక్తతలు దీనికి కారణం.

# ప్రధాని సుశీల కర్కికి మోదీ శుభాకాంక్షలు





**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:**నేపాల్ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.జస్టిస్ సుశీల కర్కిశుక్రవారం తాత్కాలిక ప్రధానమంత్రిగాప్రమాణ స్వీకారం చేశారు.దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఆమెనుపదవిలోకి ప్రమాణంచేయించారు. దీంతో నేపాల్‌లో ప్రధాని పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు.ఈ ఘట్టం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఇప్పటి వరకు పురుషుల ఆధిపత్యం కొనసాగిన నేపాల్ రాజకీయాల్లో సుశీలకర్కి కొత్తదారినిచూపించారు. తాత్కాలిక ప్రధానిగా ఆమె ఎంపిక కావడం మహిళా సాధికారతకు పెద్ద విజయంగా భావిస్తున్నారు.మహిళలకు ఇది గొప్ప గౌరవమని, కొత్త ఆశలు రేకెత్తించిందని సామాన్య >>2

# మెడికల్ కాలేజీలపై మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం :హోం మంత్రి అనిత



**గుంటూరు,సెప్టెంబర్13:** 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యంతో పీ3మోడల్ను అనుసరిస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాసమావేశం నిర్వహించి మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఫుల్ టైమ్ బెంగళూరు ప్యాలెస్లో కూర్చొని,పార్ట్ టైమ్గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.లండన్ మెడిసిన్ మానేసి మెడికల్ కళాశాలల నిర్మాణంపై ఏదేదో మాట్లాడుతున్నారని,ప్రజలను భయపెట్టిరాజకీయ లాభం పొందడమే జగన్ లక్ష్యం" అని స్పష్టం చేశారు.జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా 17 మెడికల్ కాలేజీలు కట్టాం అని అబద్ధాలు అల్లుతున్న జగన్ రెడ్డి వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప జగన్ కట్టానని చెప్తున్న 17 మెడికల్ కాలేజీల్లో మరేమి లేవు. 17 మెడికల్ కాలేజీలు కట్టడానికి అయ్యే రూ.8,500 కోట్లలో ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450 కోట్లు మాత్రమే.జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా అంటున్నారు అని వైసీపీనేతలు అనడంహా స్యాస్పదం అన్నారు.మదనపల్లి,మార్కాపురం,బాపట్ల,పాలకొల్లు,నర్సీపట్నం,మచిలీపట్నం,ఏలూరు ఇలా ఎక్కడ చూసినా జగన్‌స్థాపించిన మెడికల్ కాలేజీలు అంటే మసిపూసిన మారేడుకాయలే.అని అన్నారు. ఈ కాలేజీల్లో బోర్డునుచూసి జనంఆహా అనుకుంటున్నారు.మెడికల్ కాలేజీలునిర్మించడం అయిపోదువీటన్నింటిలో జగన్‌ఏదైనా పర్ఫెక్ట్‌గా కట్టింది మాత్రం శిలాఫలకాలే. ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదన్నారు. పునాదులకే మెడికల్ కాలేజీలను పరిమితం చేశారన్నారు.తరగతి గదులు,ల్యాబ్లు, బోధన సిబ్బందులు ఇలా ఏమి లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మించడం అయిపోదు.అవి పూర్తిచేసి యువతకు వైద్య విద్యను అందించాలి.జగన్ హయాంలో కట్టానంటున్న మెడికల్ కాలేజీల పరిశీలనకు 2024 జూన్లో వచ్చిన విలీది ప్రతినిధులు తన ఆహా కట్టడాలు చూసి సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. మీరు చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది" అని మండిపడ్డారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి పీపీపీ అంటే జగన్ ప్రైవేట్ పార్టనర్షిప్ కాదు పీపీపీ మోడలను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయం పుట్టిస్తున్నారన్నారు.పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావట్లేదన్నారు.పీపీపీవిధానంలో కళాశాలయాజమాన్య >>2

# ప్రభుత్వ రంగసంస్థల బలోపేతంపై దృష్టి సారించాలి



**హైదరాబాద్,సెప్టెంబర్13:**తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి, కొత్త ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జీ.టి. జీవన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఏర్పడి పుష్కర కాలం గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు,క్రమబద్ధీకరణ అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న కార్పోరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు, కొత్త నియామకాల అవసరంపై త్వరలోనే ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.ఉద్యోగుల సమస్యలు మరియు క్రమబద్ధీకరణ అవసరం తెలంగాణలో ప్రస్తుతం 93 ప్రభుత్వ రంగ కార్పోరేషన్లు ఉన్నాయని,వాటిలో 32 కార్పోరేషన్లు ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా ప్రజలకు వారధిగా పనిచేస్తున్నాయని జీవన్ చెప్పారు. ఈ సంస్థలు ప్రభుత్వానికి ఎన్నో లాభాలను తెచ్చిపెడుతున్నందున కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టడం అత్యవసరమని ఆయన సూచించారు. అదేవిధంగా,ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న కార్పోరేషన్ల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వాటిని సత్వరమే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్పోరేషన్లకు ఛైర్మన్లు, పరిపాలన అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమించాల్సిన అవసరం ఉందని, తద్వారా సంస్థలు బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం కార్పోరేషన్లలో తగిన ఉద్యోగులు లేకపోవడం వల్ల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై ఆధారపడాల్సి వస్తోందని, కొన్ని సంస్థల్లో ఎండీలు లేకపోవడంతో ఇంచార్జ్‌లతో కొనసాగించడం వల్ల పురోగతి సాధించడం కష్టమవుతోందని ఆయన అన్నారు.కార్పోరేషన్ల రీఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేసి,ఆ బాధ్యతలను మాజీ సీఎస్ శాంతికుమారికి అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న ప్రభుత్వ కార్పోరేషన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్పోరేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని జీవన్ గుర్తు చేశారు.వ్యవసాయ రంగం,పోలీస్ హౌసింగ్ బోర్డు,బేవరేజెస్,మినరల్,టూరిజం,మెడికల్ హెల్త్,పారిశ్రామిక రంగం,స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్లు ఇలా అనేక విభాగాల్లో ఈ సంస్థలు రైతులకు, విద్యాసంస్థలకు,ప్రజలకు సేవలు అందిస్తున్నాయని వివరించారు.అందువల్ల కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టడం,మౌలిక వసతులను మెరుగుపరచడం వంటి చర్యల్లో ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనే యోచన కెటిఆర్ ది



**హైదరాబాద్,సెప్టెంబర్13:**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని ఆలోచన బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ దే అని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,88మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఇతరపార్టీలనుంచి ఎమ్మెల్యేలను తీసుకున్నది నిజంకాదా అనిప్రశ్నించారు. ప్రభుత్వం నేడో,రేపో కూలిపోతుందని కేటీఆర్ అన్నారనీ,దానిపై ఆయనస్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేలకు సిగ్గు ఉందా?"అని అడిగిన కేటీఆర్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ కోసం చేసిన త్యాగాలపై విమర్శ తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది మంది యువకులు ప్రాణత్యాగం చేసినా,అమరుల ఆశయాలకు అనుగుణంగా ఒక్క పని కూడా చేయలేదని జూపల్లి అన్నారు. బదులుగా అమరుల ఆత్మలకు తూట్లు పొడిచే పనులు ఎన్నో చేశారని ఆరోపించారు. చెప్పులు మోసిన సంతోష్‌రావుకు ఎంపీ పదవి ఇచ్చినప్పుడు ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. వేల కోట్లు అక్రమార్జన చేశారని కవితే చెప్పిందని, ఆమె అబద్ధం చెప్పలేదని పేర్కొన్నారు.కవిత, కేటీఆర్ ఇద్దరూ ఒకటేనని,కెసిఆర్‌కుటుంబమంతా ఒకేముక్క అని వ్యాఖ్యానించారు.అప్పుల కుప్పగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినందుకు కేటీఆర్ సిగ్గుపడాలని జూపల్లి అన్నారు.వాస్తవాలు మాట్లాడితే వాటినివక్రీకరించి బూతులుగా ప్రచారం చేస్తున్నారనివిమర్శించారు. పార్టీమారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ లేదాసుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ప్రతి విషయానికి ఒకసమయం,సందర్భం ఉంటుందని,కేటీఆర్ వాస్తవాలకు,బూతులకుతేడా తెలియని వ్యక్తిఅని ఆయన తీవ్రంగా విమర్శించారు.నా మాటలను వక్రీకరించారు:జూపల్లి >>2

# శ్రీవారి ఆలయం మినీహుండీలో చోరీ



**తిరుమల,సెప్టెంబర్13:**సామాన్యభక్తులతో బాటు నిందితుడుగా ఉన్న తమిళనాడు వాసి శ్రీవారిని దర్శించుకున్న తరువాత బంగారుబావివద్ద ఉన్న స్టీల్ హుండీలో చోరీచేశాడు.ఈ సంఘటనను సిసి కెమెరా కమాండ్ రూమ్‌నుండి భద్రత సిబ్బంది గమనించే లోపుఅతను తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఆలయం వెలుపలకు వచ్చేసమయంలో భద్రత సిబ్బందిపట్టుకున్నారు. గురువారం సాయంత్రం ఈసంఘటనజరిగింది. తమిళనాడు తిరువణ్ణాలికి చెందిన వేణుభక్తుల్లాగే ఆలయంలోనికి వచ్చాడు.బంగారుబావి >>2

## అంగన్‌వాడీ కేంద్రంలో 4,687 పోస్టులు

>>ఉత్తీర్ణత కలిగిన 4,687 మంది మినీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా గుర్తించి, వారి నెలవారీ గౌరవ వేతనాన్ని రూ.11,500కు పెంచింది.ఇది వారు చేసే సేవలకు గుర్తింపుగా మారుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలనే యోచన కెటిఆర్ ది

>>ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పోటీ చేసిన సందర్భంలో ఎవరు గెలుస్తారో తెలియదని, గెలిచిన పార్టీ అధికారంలోకి వస్తుందో రాదో ముందుగా చెప్పలేమని అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చగలమో లేదో అనిశ్చితి ఉంటుందని చెప్పారు. అందువల్ల తాను ఎటువంటి హామీలు ఇవ్వనని,కానీ నిజాయితీగా కష్టపడి పని చేస్తానని మాత్రమే ప్రజలకు హామీ ఇస్తానని స్పష్టం చేశారు. అందుకే ఏడు సార్లు పోటీ చేస్తే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు.

## మెడికల్ కాలేజీలపై మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం

>> హక్కులు అంతా ప్రభుత్వానిదే అని అన్నారు. నిర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయన్నారు.జీరో ప్రాఫిట్తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయని,33 సంవత్సరాల తర్వాత మెడికల్ కాలేజీలు ప్రభుత్వ అధీనంలోకి వస్తాయని, కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నారన్నారు.

## ప్రధాని సుశీల కర్కికి మోదీ శుభాకాంక్షలు

>> ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మోదీ శుభాకాంక్షలుసుశీల ప్రమాణ స్వీకారం అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేస్తూ,నేపాల్ ప్రజల శాంతి,అభివృద్ధి కోసం భారత్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. సుశీల నాయకత్వంలో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సుశీల ప్రధానిగా రావడంపై నేపాల్‌లోని రాజకీయ పార్టీలు విభిన్న అభిప్రాయాలు వెల్లడించాయి. కొందరు ఇది ప్రజాస్వామ్యానికి మేలని చెబుతుంటే, మరికొందరు ఇది కేవలం తాత్కాలిక చర్యగా భావిస్తున్నారు. అయితే సాధారణ ప్రజల్లో మాత్రం మహిళా నాయకత్వం పట్ల ఆశాభావం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా యువత ఈ పరిణామాన్ని స్వాగతిస్తోంది.భారత-నేపాల్ సంబంధాలపై ప్రభావంనేపాల్ ప్రధానిగా మహిళా నాయకురాలు రావడం రెండు దేశాల సంబంధాలపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. భారత్‌తో దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సుశీల పదవీకాలంలో ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో కొత్త ఒప్పందాలు కుదురుతాయని భావిస్తున్నారు.ప్రజలలో కొత్త ఆశలు సుశీల కర్కి ప్రమాణ స్వీకారం నేపాల్ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. మహిళా నాయకత్వం వలన అవినీతి తగ్గుతుందని, అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం అవుతాయని చాలామంది నమ్ముతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు ఈ పరిణామాన్ని చారిత్రాత్మక విజయంగా భావిస్తున్నారు.నేపాల్ తొలి మహిళా ప్రధానిగా సుశీల కర్కి ప్రమాణ స్వీకారం చరిత్రాత్మక ఘట్టం. ఆమె నాయకత్వం దేశానికి ఏ మార్పులు తెస్తుందో చూడాలి. అయితే ప్రస్తుతం నేపాల్ ప్రజలు ఆమెపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. మహిళా సాధికారతకు ఇది ఒక గొప్ప మలుపు అని చెప్పవచ్చు.

## శ్రీవారి ఆలయం మినీహుండీలో చోరీ

>> వద్ద స్టీల్ హుండీలో ఆనందనిలయం పక్కనే ఉన్న బంగారుబావి వద్ద స్టీల్ హుండీలో సాధారణ భక్తుడిలా కానుకలు వేసేలా నటిస్తూ అందులోంచి 4వేల రూపాయలు నగదును చోరీ చేశాడు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో నిశితంగా గమనించిన భద్రత సిబ్బంది వెంటనే ఆలయంలోని విజిలెన్ సిబ్బంది కి సమాచారం అందించారు. అతనిని పట్టుకుని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతను జేబుదొంగతనాలకు అలవాటుపడి ఇప్పుడు ఏకంగా ఆలయం లోపల మినీహుండీలోనే చోరీచేయడంతో ఆలయంలో భద్రతపై మరింత పటిష్టంగా ఉండాలని భక్తులు కోరుతున్నారు.

## ఐజ్వాల్ కు చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోదీ




**ఐజ్వాల్,సెప్టెంబర్13:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మిజోరాం మొట్టమొదటి రైల్వేలైన్ ను ప్రారంభించారు.బైరాబీగేజ్ ప్రాజెక్టును వర్చువల్ గా ప్రారంభించారు.అనంతరం దాన్ని జాతికి అంకితం చేశారు.ఇదిమిజోరాం రాష్ట్రచరిత్రలో ఒకగొప్ప మైలురాయి అన్నారుమోదీ.ఈ రైల్వేలైన్ నిర్మాణంకోసం రూ.8.070 కోట్లు ఖర్చు చేశారు.ఇది భారతీయ రైల్వే చరిత్రలోనే కాక ప్రపంచంలోనే అతికష్టమైన రైల్వే ప్రాజెక్టుల్లో ఒకటిగా రికార్టుల్లోకెక్కింది.51.38 కి.మీ పొడవైన ఈ రైల్వే లైన్ 45 భారీ సొరంగాలు,153 బ్రిడ్జిలను కలిగి ఉంది.యువతకు ఉపాధి అవకాశాలు ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం,వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగాఉపాధిఅవకాశాలుపెరుగుతాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును రూ 8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు.45 సొరంగాలు,55 ప్రధాన వంతెనలతో ఈ మార్గం నిర్మాణం అత్యంత సవాలుగా సాగిందని ఆయన వివరించారు. రైల్వే ప్రాజెక్టుతో పాటు ప్రధాని మోది పలు కీలక రహదారులకు కూడా శంకుస్థాపన చేశారు. ఐజ ద్వాల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.500 కోట్లతో నిర్మించనున్న ఐజ్వాల్ బైపాస్ రోడ్, తెన్స్టాల్‌సియాల్క్, ఖాన్కాన్ రొంగురా రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. వీటితోపాటు ఐజ్వాల్లోని ముపాలాంగ్ లో ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్కు,క్రీడాభివృద్ధి కోసం ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ హాల్ కు,రెండు రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మిజోరం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చటంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రభుత్వం పేర్కొంది.



## సద్గురు జగ్గీవాసుదేవ్ పేరిట ఎఐ విడియో మహిళకు రూ.3.75 కోట్ల టోకరా

**బెంగళూరు,సెప్టెంబర్13:**ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ సద్గురు జగ్గీవాసుదేవ్ పేరిట ఎఐ విడియో.మహిళకు రూ.3.75 కోట్ల టోకరా పేరుతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోను రూపొందించిన సైబర్ నేరగాళ్లు, బెంగళూరులో ఒక మహిళను రూ.3.75 కోట్ల మేర మోసం చేశారు.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.బెంగళూరులోని సి.వి.రామన్ నగర్‌కు చెందిన వర్ష గుప్తా అనే మహిళ ఫిబ్రవరి 25న యూట్యూబ్ చూస్తుండగా,సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు సంబంధించిన ఒక వీడియో కనిపించింది.ఆ వీడియోలో,250 డాలర్ల పెట్టుబడితో ఒక ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో చేరితే ఎక్కువ లాభాలు పొందవచ్చని సద్గురు చెబుతున్నట్లు ఉంది.వీడియోతో మోసం డీప్‌ఫేక్ టెక్నాలజీ గురించి అవగాహన లేకపోవడంతో,ఆ వీడియో అసలైనదేనని నమ్మిన వర్ష గుప్తా,వీడియో కింద ఉన్న లింక్‌ను క్లిక్ చేశారు.దీంతో ఆమెకు వలీద్ అనే వ్యక్తి ఫోన్ చేసి,తనను తాను మిరాక్స్ యాప్ ప్రతినిధిగా పరిచయం చేసుకున్నాడు.విదేశీ ఫోన్ నంబర్లు,ఈమెయిల్స్ ఉపయోగించి ఆమెతో మాట్లాడిన ఆ వ్యక్తి, మిరాక్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాడు.ఆ తర్వాత మైఖేల్ అనే మరో వ్యక్తి కూడా ఆ యాప్‌ను నమ్మవచ్చని ఆమెకు భరోసా ఇచ్చాడు.వీరి మాటలను నమ్మిన వర్ష, పలు దఫాలుగా తన ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.3.75 కోట్లను బదిలీ చేసింది. చివరికి ఆమె మిరాక్స్ యాప్ గురించి ఆరా తీయగా,అది నకిలీదని తెలిసి మోసపోయానని గ్రహించారు. దీంతో ఆమె బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రైవేటు ఇంజనీరింగ్కాలేజీలు 15 నుంచి బంద్



**హైదరాబాద్,సెప్టెంబర్10:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు ఇతర వృత్తి విద్యా కాలేజీలు ఈ నెల 15నుంచి నిరవధికంగా బంద్‌ను పాటించనున్నాయి.తమకు ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 15 నుంచి ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డేను బ్లాక్ డేగా పాటించాలని నిర్ణయించినట్టు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ ప్రకటించింది.ప్రైవేటు కాలేజీలకు రావల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే టోకెన్లను జారీ చేసిన రూ.1200 కోట్లను వెంటనే రిలీజ్ చేయాలని అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఎన్. రమేష్ బాబు, సెక్రటరీ జనరల్ డాక్టర్ కె.ఎస్. రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె. సునీల్ కుమార్, ట్రెజరర్ కె. కృష్ణారావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ నేతలు తమ సమస్యను శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.ఆర్థిక సంక్షోభంలో ప్రైవేటు కాలేజీలుతమ కాలేజీలకు రావల్సిన పెండింగ్ బకాయిల మూలంగా ఉద్యోగులు, సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు కూడా ఇవ్వలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాబోయే దసరా పండుగకు వారికి వేతనాలను ఇవ్వలేకపోతున్నందున తప్పనిసరి పరిస్థితుల్లో తాము కాలేజీలను ఈ నెల 15 నుంచి నిరవధికంగా బంద్ చేయాలని నిర్ణయించారు.దేశ చరిత్రలో మొదటిసారిగా ఇంజనీర్ల దినోత్సవాన్ని (సెప్టెంబర్ 15) బ్లాక్ డేగా పాటిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు,సవరించిన, స్వయం స్థిరమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ నమూనా తక్షణ అవసరం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పదేపదే ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదని వారు పేర్కొన్నారు.ఇప్పటికే జనరేట్ చేయబడిన టోకెన్లకు సంబంధించిన రూ.1200 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు ఫండింగ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించినా, ప్రభుత్వం సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా బంద్ ఈ దీర్ఘకాలిక ఆలస్యం కారణంగా ప్రైవేటు సంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని,అధ్యాపకులు,సిబ్బంది జీతాలు చాలా నెలలుగా చెల్లించబడలేదని అసోసియేషన్లు పేర్కొన్నాయి.చాలా మంది అధ్యాపకులు తమ ప్రాథమిక రోజువారీ అవసరాలను కూడాతీర్చుకోలేకపోతున్నారని,వారు విధులకు హాజరుకాలేని స్థితి ఏర్పడిందని తెలిపారు. దసరా సమీపిస్తుండటంతో వేలాది కుటుంబాలు జీతాల లేమితో పండుగ జరుపుకోవడానికి ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ,పీజీ కాలేజీలు కూడా ఈ నెల 16 నుంచి నిరవధిక బంద్ చేపట్టనున్నాయని తెలంగాణ రాష్ట్ర డిగ్రీ,పిజి కాలేజెస్ అసోసియేషన్ ప్రకటించింది.ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోతున్నామని,అద్దెలు,అప్పులు చెల్లించలేని పరిస్థితి వచ్చిందని సంఘం అధ్యక్షులు డాక్టర్ బి. సూర్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ తెలిపారు. ఈ నెల 15 నుంచి ప్రైవేటు ఇంజనీరింగ్,ఫార్మసీ,ఎంబిఎ,ఎంసిఎ,బి.ఎడ్,లా కాలేజీలతోపాటు 16 నుంచి ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్ పాటించనున్నాయి.మొత్తం 10నుండి12 లక్షల మంది విద్యార్థులు ప్రభావితమవుతున్నారు. గత బకాయిలతో కలిపి సుమారు రూ.8,000 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలుపెండింగ్‌లో ఉన్నాయనితెలిపారు.

## రెండేండ్ల కూతురిని చంపి ప్రియుడితో పరార్




**మెదక్,సెప్టెంబర్13:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని భావించిన ఓ తల్లి, తన రెండేళ్ల చిన్నారిని హత్య చేసిన కేసు స్థానికులను తీవ్రంగా కలచివేసింది.కుటుంబ పరిస్థితులు మరియు వివాహేతర సంబంధం శబాష్‌పల్లి గ్రామానికి చెందిన మమత, ఐదేళ్ల క్రితం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌ను వివాహం చేసుకుంది. వీరికి చరణ్, తనుశ్రీ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్తకు నత్తి సమస్య ఉండడంతో మమత పుట్టింటికి వెళ్లింది. అక్కడ ఆమెకు అదే గ్రామానికి చెందిన ఫయాజ్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పడింది.ఈ సంవత్సరం మార్చిలో మమత, ప్రియుడు ఫయాజ్‌తో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే పెద్దల జోక్యంతో తిరిగి భర్త దగ్గరికి చేరింది. కానీ జూన్ 7న మరోసారి ఫయాజ్‌తో పారిపోయి, కొడుకు చరణ్‌ను పుట్టింట్లో వదిలి, కూతురు తనుశ్రీని వెంట తీసుకెళ్లింది.దర్యాప్తులో బయటపడిన భయానక నిజం మమత, తన కుమార్తె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. దర్యాప్తులో భాగంగామమత, ఫయాజ్ గుంటూరులో ఉన్నారని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, కూతురిని ఊరి చివర గొంతు పిసికి చంపి, పూడ్చిపెట్టినట్లు నిందితులు ఒప్పుకున్నారు. పోలీసులు వారి చూపించిన ప్రదేశంలో నుంచి చిన్నారి మృతదేహాన్ని వెలికితీశారు. ప్రస్తుతం మమత, ఆమె ప్రియుడు ఫయాజ్‌పై హత్య కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది.

## కూటమి ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల ధన్యవాదాలు: ఎమ్మెల్యే



**గుంటూరు,సెప్టెంబర్13:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కోసం రూ.15 వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాహర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,ఇది కార్మిక,కర్షక ప్రభుత్వం అని, కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆటో డ్రైవర్ల తరఫున ధన్యవాదాలు తెలిపారు.వైసీపీ పాలనపై విమర్శలు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి,రూ.20 వేలు అధిక ఫైన్ల రూపంలో తిరిగి లాక్కున్నారని వర్ల కుమార్ రాజా విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం రూ.1,400 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని గుంతల రోడ్లను బాగు చేసిందని, ఈ సమర్థవంతమైన పాలన చూసి జగన్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు.ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. జగన్ ప్రజలకు మేలుచేసే పథకాలను రాక్షసుడిలా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వ పథకాలు,లోకేశ్ సేవలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా మారాయని వర్ల కుమార్ రాజా తెలిపారు.15 నెలల పాలనలోనే హామీలను అమలు చేశామని, అమ్మఒడిలో ఒకబిడ్డకే సాయంలభించగా,ఇప్పుడు తల్లికివందనం పథకం అందరికీ వర్తింప జేస్తున్నామని అన్నారు.అన్నాక్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని,మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాఇస్తున్నామని, విద్యార్థినులకు ఉచితబస్సు ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు.అంతేకాకుండా,నీట సంఘాలను నియమించి రైతులను భాగస్వాములను చేసి కాలువల పునరుద్ధరణ చేశామని, అన్నదాత సుఖీభవ పథకం విజయవంతంగా అమలు చేశామని చెప్పారు.నేపాల్‌లో తెలుగువారు చిక్కుకున్నప్పుడు దేశంలో ఏరాష్ట్రం చేయని విధంగా నారా లోకేశ్ ముందుగా స్పందించి వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారని,ఆయన సేవలను దేశం మొత్తం ప్రశంసిస్తోందని తెలిపారు.

## అదుపులో డయేరియా..ఆ వ్యాధితో ఎలాంటి మరణాలు లేవు

**విజయవాడ,సెప్టెంబర్13:**రాష్ట్రంలో ఆరోగ్యరంగంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేసారు. క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందు తున్నాయన్నారు. వైద్యరంగంలో మందులకు కొరత లేదన్నారు.తరుణ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్ నుంచి పీహెచ్సీలు,సీహెచ్సీలు, ఏరియా ఆస్పత్రులకు అత్యాధునీక భవన వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్య సేవలు అం దుబాటులో ఉన్నాయన్నారు.డయేరియా పూర్తిగా అదుపులోతురక పాలెంలో అనారోగ్య సమస్యలు. పలువురి మృతిగల కారణాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిందన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామన్నారు. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ రాజరాజేశ్వరి పేటలో డయేరియా పూర్తిగా అదుపులో ఉందన్నారు. ఈ ప్రాంతంలో తాను పర్యటించానన్నారు. రోగపీడితులందరికి వైద్య అందుతుందన్నారు. అక్కడ నీటి కాలుష్యం వలన డయేరియా ప్రబలలేదని ప్రాథమిక నివేదికలు తెలిపాయన్నారు. ఆయినా మళ్ళీ నీటి పరీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. డయేరియా వలన ఎవ్వరు మరణిం చలేదన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 100 పడకల విస్తరణ కోసం భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విజయవాడ పార్ల మెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ఏపీ ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్యతో కలిసి చేసారు. శంకుస్థాపన శిలా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలను నిర్మిస్తుందన్నారు. గత సీఎం జగన్ మెడికల్ కళాశాల నిర్మిస్తామని ప్రకటించి, భవన వసతులు, ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా చేసారన్నారు. ఫలితంగా పలువురు విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి తమ ప్రభుత్వం పిలిచిన టెండర్లు ఆపే దమ్ము జగన్కు లేదన్నారు.వైద్య రంగానికి సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అనతి కాలంలోనే నందిగామ హాస్పిటల్ అభివృద్ధిని శరవేగంగా పరుగులు పెట్టిస్తామని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు అనునిత్యం అభివృద్ధి కోసం తనతో చర్చలు జరుపుతారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి శంకుస్థాపన 1998 సెప్టెంబర్ 10న జరిగిందని, ఆనాటి శాసనసభ్యులు స్వర్గీయ దేవినేని వెంకటరమణ దూరదృష్టి మరియు ప్రజాసేవా భావనతో ఈ ప్రాజెక్ట్ మొదలైందని గుర్తు చేశారు.డివిఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ నిర్మాణం మొదలు దేవినేని ప్రయత్నాలతో డివిఆర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నిర్మాణం మొదలైంది. కానీ, దురదృష్టవశాత్తు వారు మరణించిన తర్వాత, 1999 డిసెంబర్ 2న ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగింది. ఆనాటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దీనిని ప్రారం భించారని తెలియజేశారు. ముఖ్య అతిథిగా అప్పటి విజయవాడ పార్లమెంట్ సభ్యులు గద్దె రామ్మోహన్ రావు గారు హాజరయ్యారు అని ఆమె తెలిపారు. గత వైసీపీ పాలకుల రాక్షస పాలన కారణంగా 100 పడకల ఆసుపత్రి ప్రాజెక్ట్ అటకెక్కిందని, దానిని తిరిగి ఈ రోజు శంకుస్థాపన చేయడానికి ముఖ్యంగా సహకరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంపీ కేశినేని శివనాద్ చిన్నికి పేరుపేరునా ధన్యవాదాల న్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, తన సోదరి తంగిరాల సౌమ్య హాస్పిటల్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఆమె అని నిత్యం అభివృద్ధికై తన ప్రజల యోగక్షేమాల కోసం పరితపిస్తారు. ఇటువంటి నేత ఉండటం అదృష్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, పిట్టల శ్రీదేవి, వివిధహోదాల్లోగల కూటమి నేతలు, ఆసుపత్రి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హాస్పిటల్లో రాబోయే కాలంలో కావలసిన సదుపాయాలు, వస తులనిమిత్తం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖతో కూడిన వినతి పత్రాలను మంత్రికి అందజేసారు.

## మెలియాయిడోసిస్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి

**గుంటూరు,సెప్టెంబర్13:**గుంటూరు జిల్లా తురకపాలెంలో వెలుగు చూసిన మెలియాయిడోసిస్ కేసులు ఇప్పుడు చెబ్రోలు మండలంలోనూభయాందోళన కలిగిస్తున్నాయి. గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన చల్లా సీతారామిరెడ్డి మృతి చెందడంతో వైద్య శాఖ మరింత అప్రమత్తమైంది.ఇటీవల జ్వరం కారణంగా ఆసుపత్రికి వెళ్లిన తొమ్మిదిమందిలో నలుగురిలో కొత్త రకం బ్యాక్టీరియా గుర్తించబడింది. బాధితులకు పూర్తిస్థాయి పరీక్షలుజరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆశా వర్కర్ సులోచన మరణం అనుమానాస్పదం సెప్టెంబర్ 12న చెబ్రోలు గ్రామానికి చెందిన ఆశావర్కర్ సులోచన(45)జ్వరం,ఉబ్బసం వంటిలక్షణాల తో మృతిచెందారు.ఆమె మరణంపై అధికారులు నివేదికలు పరిశీలిస్తున్నారు. గ్రామంలో జ్వరంబారిన పడినవారికి చెబ్రోలు పీహెచ్‌సీ లోచికిత్స అందజేస్తు న్నట్లు వైద్యులుతెలిపారు.బాధితులు కోలుకుంటున్నారని కూడాపేర్కొన్నారు. వైద్యుల నివేదికలు: స్టెఫెలో కొత్త బ్యాక్టీరియా పాజిటివ్ చెబ్రోలు పీహెచ్‌సీ



వైద్యురాలు డా.ఊర్మిళ వెల్లడించిన వివరాల ప్రకారం,తొమ్మిది మందికి బ్లడ్ కల్చర్ టెస్టులు చేయగా ఐదుగురిలో స్టెఫెలో కొత్త బ్యాక్టీరియా పాజిటివ్‌గా తేలింది. మరో కేసులో మెలియాయిడోసిస్ అనుమానాలు వ్యక్తమయ్యాయి.



## ఇంద్రకీలాద్రిలో దసరా ఏర్పాట్లు ముమ్మరం

**ఇంద్రకీలాద్రి:బెజవాడ,సెప్టెంబర్11:** దుర్గమ్మవారి ఆలయంలో ఈ నెల22 నుండి ప్రారంభం కాను న్న దసరాఉత్సవాలకు ఏర్పాట్లు వేగంగా జరు గుతున్నాయి.ఈఓవి.కె.శీనా నాయక్ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ తగిన సూచనలు చేస్తున్నారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా కాంట్రాక్టర్లు పనులను నాణ్యతతో,వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీషా శుక్రవారంఆదేశించారు. ఏదైనా సమస్య లు ఉంటే అధికారులతో సమన్వయం చేసుకోవా లని,ఫిర్యాదులు ఉంటే కలెక్టర్,ఈఓ, దేవదాయ శాఖ కమిషనర్‌లకు తెలియజేయవచ్చని సూచించారు.భక్తులు,విద్యార్థుల కోసం ప్రత్యేక సేవలు ఆలయ వేదపాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైరల్ వ్యాధులపై అవగాహన కల్పించి,అవసరమైన వారికిచికిత్స అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు అందించేని త్యాన్నదానం నాణ్యత, రుచిపై భక్తులు సంతృప్తి వ్యక్తంచేశారు.కలెక్టర్ ఆదేశాలమేరకుఈఓ,ఏఈఓ ల అన్నప్రసాదం పంపిణీని నిరంతరం పర్యవేక్షి స్తున్నారు.నెల్లూరు కలెక్టర్ దర్శనం నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా తన సతీమణి తో కలిసి శుక్రవారం దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయఈఓవారికిశ్రీఅమ్మవారిప్రసాదం,శేషవస్త్రం ,మెమెంటోలను అందజేశారు.వేద పండితులు వారికి వేదాశీర్వచనాలు పలికారు.

## చార్లీ కిర్క్ హత్యకేసు

**వాషింగ్టన్,సెప్టెంబర్13:** తీవ్ర సంచలనం సృష్టించిన చార్లీ కిర్క్ హత్యకేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోం ది.నిందితుడిగా అనుమానిస్తున్న టైలర్ రాబిన్స న్‌ను స్వయంగా కన్నతండ్రే అప్పగించాడు. కొడుకు తప్పు చేశాడని తెలిసి,అతడిని రక్షించే ప్రయత్నం చేయకుండా స్వయంగా ప్రభుత్వంతో మాట్లాడి మరీ తన్నకొడుకును పోలీసులకు అప్పగించాడు.దీంతో చార్లీకిర్క్ను హతమార్చి రెండురోజులుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు టైలర్ పోలీసుల కస్టడీలో ఉన్నాడు.నాన్న ఓ పోలీసు..కొడుకు నేరస్తుడు టైలర్ రాబిన్సన్ తండ్రి అయిన మ్యాట్ లా ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంలో పనిచేశారు. ఈయన వాషింగ్టన్ కౌంటీషెరీఫ్డిపార్ట్ మెంట్లో దాదాపు 27 సంవత్సరాలు పనిచేశారు. కిర్క్ను హత్య చేసిన అనంతరం ట్రైలర్ తన తండ్రి వద్ద నిజాయితీగా చేసిన నేరాన్ని ఒప్పుకొన్నట్లుగా తెలుస్తోంది. దీంతో తండ్రి మ్యాట్ ఓ మంత్రితో మాట్లాడి,కొడుకును పోలీసులకు అప్పగించాడు. టైలర్‌రాబిన్సన్ ఫొటోలు మీడియాలో విడుదల అయిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామాలన్నీ జరిగాయని చెబుతున్నారు.



## రూ. 12లక్షల లోపు ఆదాయం ఉన్నా ఐటీఆర్ దాఖలు చేయాలా?




**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:** 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 2024-2025 రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున రూ.12లక్షల లోపు ఆదాయం ఉన్నవారు ఐటీఆర్ ఎందుకు దాఖలు చేయాలి అనే సందేహంఅనేకుల్లో ఉంది.దీనిపై ఆర్థిక నిపుణులు ఏమని చెబుతున్నారంటే రూ.12లక్షలకంటే తక్కువఆదాయం ఉన్నవారు దాఖలు మినహాయింపు పొందుతారని ఆన్లైన్ లో తప్పుదారి పట్టించే సలహాలను నమ్మవద్దని అంటున్నారు.చెల్లింపుదారులను ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్న దీనిపై పన్ను చెల్లింపుదారులను ఆర్థిక నిపుణులుహెచ్చరిస్తున్న విషయాలు ఏమంటే మీ ఆదాయం రూ.12 లక్షల కంటే తక్కువఉన్నా ఎలాంటి మినహాయింపులు లేవ నేది నిజం.ప్రస్తుతం ఆన్లైన్లో ఈ పన్నుల నుంచి మినహాయింపులు ఉన్నాయనే అసత్య వార్తల్ని నమ్మవద్దని ఆర్థిక నిపుణుడు రితేష్ సబర్వాల్ తెలిపారు.



## శ్మశానంలో నేర ముఠాను పోలీసులు అదుపులోకి తిసుకునారు

**హైదరాబాద్,సెప్టెంబర్13:**హైదరాబాద్‌బేగంపేట లోని శ్యాంలాల్‌బిల్డింగ్స్ సమీపంలో శ్మశానాన్ని కేంద్రంగా మార్చి వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు రట్టు చేశారు.ఈసంఘటన స్థానిక ప్రజలలో తీవ్ర ఆందోళన సృష్టించింది, ఎందుకంటే పవిత్రంగా భావించే శ్మశానాన్ని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించడం ఒక పెద్ద చట్ట ఉల్లంఘన.పోలీసుల కథనం ప్రకారం,మాధవి అనే మహిళ ఈ వ్యభిచార గృహాన్ని నడిపిస్తోంది. యువతులను ఆకర్షించి కొంతకాలంగా వ్యభిచార దందా కొనసాగించ బడుతున్నట్లు తెలుస్తోంది.గదులు మరియు పరిసర ప్రాంతాలను అడ్డాగా మార్చి ఈ నకిలీ వ్యాపారాన్ని నిర్వహించారని పోలీసులు వెల్లడించారు.బేగంపేట పోలీసులు పక్కా ప్రణాళికతో శ్మశానంపై దాడి చేసి, మాధవి, ఒక యువతి, మరియు ఒక వ్యక్తిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అదనంగా,విటుడిగా గుర్తించిన వ్యక్తి సివిల్ కాంట్రాక్టర్ అనితెలిసింది.ముగ్గురిపై కేసునమోదు చేశారు.ప్రస్తుతం పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ ముఠా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ జరుగుతోంది. పోలీసులు స్థానికుల ఆందోళనను తీరుస్తూ, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను సీరియస్‌గా పరిశీలిస్తారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు అదనపు నిధులు ఒక్కో ఇంటికి రూ.39 వేలు..



**హైదరాబాద్,సెప్టెంబర్13:** ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద పేదలకు గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం కొత్తగా కేంద్రం నుండి అదనపు నిధులను పొందుతోంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో పాటు, ఉపాధి హామీ పథకం మరియు స్వచ్ఛ భారత్ మిషన్ల అనుసంధానం ద్వారా ప్రతి ఇంటికి అదనంగా రూ. 39 వేలు లబ్ధిదారులకు అందనున్నాయి. ఈ నిర్ణయంతో పేదల సొంతింటి కల సులభంగా నెరవేరనుంది.ఆర్థిక సహాయం, నిధుల పంపిణీ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కో ఇంటికి కేంద్రం నుంచి మొత్తం రూ. 1.11 లక్షలు లభిస్తాయి. ఇందులో ఇంతకుముందు ఇస్తున్న పీఎం ఆవాస్ యోజన కింద రూ.72 వేలతో పాటు,అదనంగా ఉపాధి హామీ పథకం కింద రూ.27 వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.12 వేలు ఉంటాయి.దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.3.89 లక్షలు కలిపి, ఒక్కో లబ్ధిదారుడికి మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. ఇంటి నిర్మాణం పనులను లబ్ధిదారులు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 90 రోజుల పాటు చేసుకోవచ్చు, దీని ద్వారా వారికి రోజుకు రూ.300 కూలీ లభిస్తుంది.అదనపు నిధుల కోసం,ఇప్పటికే ఇళ్ల మంజూరు అయిన 3 లక్షల కుటుంబాలలో 2లక్షల మందికి జాబ్ కార్డులు ఉన్నాయి.మిగిలిన వారికి త్వరలో కార్డులు ఇవ్వాలని అధికారులు గ్రామీణాభివృద్ధి శాఖకు లేఖ రాశారు.పథకం అమలు,పారదర్శకత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రెండు దశల్లో 3.18 లక్షల ఇళ్లకు మంజూరు లభించగా,వాటిలో 2 లక్షల ఇండ్ల నిర్మాణం ప్రారంభమైంది.

## బాలయ్య దసరా రిలీజ్ కోసం సిద్ధమవుతున్న సినిమా




**టాలీవుడ్,సెప్టెంబర్12:** నందమూరి బాలకృష్ణ తన సక్సెస్"వీరసింహారెడ్డి తర్వాత వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మూడు కొత్త ప్రాజెక్టుల పై దృష్టి సారిస్తున్నారు.111: గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ స్టేజ్‌లో ఉంది. వెంకట సతీశ్ కిలారు నిర్మించనుండగా, ఇది ఒక ఎపిక్ యాక్షన్ స్టోరీగా ఉండనుందని మేకర్స్ వెల్లడించారు.బాలకృష్ణ ఇందులో ఇప్పటివరకు చూడని శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ సినిమా దసరా పండగ సందర్భంగా ప్రారంభం అవ్వనుంది.బాలయ్యక్రిష్ ప్రాజెక్ట్: అలాగే,బాలకృష్ణ,దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో కూడా ఒక సినిమా రాబోతుందని టాలీవుడ్ వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక సమాచారం విజయదశమి సమయానికి అందవచ్చని అంచనా.బాలయ్య ఈ రెండు సినిమాలను ఒకేసారి షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.అఖండ 2:బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్, అభిమానుల అంచనాలను అధిగమించడానికి సిద్ధంగా ఉంది.గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన"సింహా,"లెజెండ్,అఖండ చిత్రాలు బ్లాక్‌బస్టర్ విజయాలు సాధించాయి.తాజాగా విడుదలైన టీజర్లో బాలకృష్ణ యాక్షన్ సీన్స్,డైలాగ్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు, ముఖ్యంగా త్రిశూలం సీన్ వైరల్ అయ్యింది. కొన్ని జునీశ్రీ సీన్స్పై విమర్శలు వచ్చినప్పటికీ, మేకర్స్ ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌పై మరింత శ్రద్ధ చూపిస్తున్నారు.వాయిదా: అయితే,అఖండ 2 మొదట సెప్టెంబర్ 27న విడుదల కావాలని ప్లాన్ చేయగా,రీరికార్డింగ్ మరియు గ్రాఫిక్స్ పనులు పూర్తి కాకపోవడం వల్ల తాత్కాలికంగా వాయిదా పెట్టబడింది.14 రీల్స్ ప్లస్ సంస్థ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించి, త్వరలో కొత్త విడుదల తేదీని తెలియజేస్తామని చెప్పారు.

## బాహుబలి 2 రికార్డును బద్దలు కొట్టిన మలయాళ చిత్రం

**టాలీవుడ్,సెప్టెంబర్12:**మలయాళ చిత్రసీమ నుంచి ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన చిన్న చిత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనాన్ని సృష్టిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు బాగా పరిచయమైన నటి కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించిన"లోక చాప్టర్ 1:చంద్ర" (తెలుగులో కొత్తలోక) బాక్సాఫీస్ వద్ద సునామీలా వసూళ్లు రాబడుతూ, అద్భుతమైన రికార్డులు నమోదు చేస్తోంది.రికార్డులు తిరగరాసిన వసూళ్లు కేవలం 15 రోజుల్లోనే ఈ సినిమా కేరళలో అద్భుతమైన కలెక్షన్లు సాధించింది.రాజమౌళి యొక్క బాహుబలి 2" మొత్తం ప్రదర్శనలో రూ.73 కోట్లు వసూలు చేయగా,కొత్తలోక" రెండు వారాల్లోనే రూ.74.7 కోట్లు రాబట్టి ఆ రికార్డును అధిగమించింది.దీంతో కేరళలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో నాలుగో స్థానాన్ని దక్కించుకుంది.ప్రస్తుతం నంబర్ 1 స్థానమే దీని తదుపరి లక్ష్యం.బడ్జెట్‌తో పోలిస్తే భారీ విజయం రూ.30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమా,బలమైన కథనం కారణంగా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం.15వ రోజు కూడా రూ.3.85 కోట్లు రాబట్టడం దీని స్థిరమైన విజయాన్ని నిరూపిస్తోంది.సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌కు ఆదరణ భారతీయ సినిమాల్లో తొలిసారి సూపర్ ఉమెన్ కాన్సెప్ట్‌ను ప్రాధాన్యతగా చూపిన ఈ ఫాంటసీ డ్రామాలో,అసాధారణ శక్తులున్న చంద్ర"పాత్రలో కళ్యాణి నటనకు విమర్శకులు ప్రశంసల వర్షం




కురిపిస్తున్నారు.కళ్యాణి ప్రియదర్శన్‌కు మలుపు తెలుగులో హలో",చిత్రలహరి" వంటి సినిమాలతో కనిపించినా ఆశించిన స్థాయి విజయం దక్కని కళ్యాణి,ఇప్పుడు ఈ చిత్రంతో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకుంది.ప్రముఖనటుడు దుల్కర్‌సల్మాన్ తన వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమాకు డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. జానపద కథలకు ఆధునిక సూపర్ హీరో అంశాలను జోడించి రూపొందించిన ఈ చిత్రం,కంటెంట్ ఉంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని మరోసారి నిరూపించింది.

## రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదు: బ్రహ్మానందం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్11:** మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రహ్మానందం తన అనుభవాలను,జీవితంలోని ఎన్నో మలుపులను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.బ్రహ్మానందం మాట్లాడుతూ,తాను రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశ్యం ఎప్పుడూ లేనని, తనకు రాజకీయ నేపథ్యం కూడా లేదని స్పష్టంచేశారు.నేను పేద కుటుంబం నుంచి వచ్చాను. జీవితం మొదట్లో చాలా కష్టాలే ఎదురయ్యాయి.ఉపాధ్యాయుడిగా నా ప్రయాణం ఆరంభమైంది. అయితే నటనపై ఉన్న అమితాసక్తి నన్ను సినిమా రంగంలోకి తీసుకొచ్చింది. అదృష్టం కలిసివచ్చి, ప్రేక్షకులు చూపిన మమకారం వల్లే ఇంతదూరం వచ్చాను" అని ఆయన చెప్పారు.బ్రహ్మానందం మాట్లాడుతూ.. "నేను ఈ పుస్తకం రాయడానికి ఎంతో మంది స్ఫూర్తి ఇచ్చారు.నాకు ఎలాంటి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేదు ఎంతో మంది మహానుభావులు చిన్న స్థాయి నుంచి నేడు దేశం గర్వించే స్థాయికి చేరుకున్నారు.1200కి పైగా సినిమాలు చేశానంటే అది కచ్చితంగా ఆ నటరాజస్వామి ఆశీర్వాదంతో పాటు ప్రేక్షకుల అభిమానం,ప్రేమే కారణం అని చెప్పుకొచ్చారు.నా జీవితంలోని ఎత్తుపల్లాలు, సినీ ప్రయాణంలో పడిన కష్టాలు,అందుకున్న సత్కారాలు అన్నీ ఈ పుస్తకంలో రాశాను. నాకు ఎలాంటి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేదు.రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి కూడా లేదు. నా జీవితంలో సినీ రంగానికే అంకితం చేశారు.నా పదవికి విరమణ ఉంటుందేమో కానీ పెదవికి ఉండదు.మనం ఎంతో పవిత్రంగా చూసే కమలం బురద నుంచే పుడుతుంది. అలాగే కష్టపడి పనిచేస్తేనే విజయం వరిస్తుంది. ఈ విషయంతో వెంకయ్యనాయుడు నాకు ఎంతో ప్రేరణగా ఉంటారు. ఈ మధ్య సినిమాలు తగ్గించేసినా మీమర్స్ నన్ను వైరల్ చేస్తున్నారు.అందుకే ఈ మధ్య గ్లోబల్ కమెడియన్‌గా అవార్డు కూడా ఇచ్చారు. నన్ను కమెడియన్ నుంచి మీమ్స్ బాయ్‌గా మార్చేశారు.ఏం చేసినా పది మందిని నవ్వించడమే నా జీవిత లక్ష్యం అన్నారు బ్రహ్మానందం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.బ్రహ్మానందం అలుపెరుగనిఆర్టిస్ట్.ఇప్పటికీ సినిమాల్లో నటిస్తున్నారు.నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది: వెంకయ్యనాయుడు హిందీ,ఇంగ్లీష్ భాషల్లో తీసుకొచ్చిన ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది.ఈ పుస్తకం ఆరు భాషల్లో వస్తోంది.బ్రహ్మానందం 1200 సినిమాల్లో నటించారు. ఆయన తెరపై కనిపిస్తే చాలు తెలియకుండానే నవ్వు వచ్చేస్తుంది.ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ మాతృభాషని నేర్చుకోవాలి. అలాగే మనదేశంలో ఎక్కువ మంది హిందీ మాట్లాడతారు. దేశం దాటి బయటికి వెళితే ఇంగ్లీష్ రాకపోతే బతకలేం.అందుకే ప్రతి ఒక్కరూ మాతృభాషతో పాటుమనకి అవసరమైన భాషల్నికూడా నేర్చుకోవాలి అనిప్రసంగించారు.

## కాంగోలో పడవ ప్రమాదం..193 మంది జలసమాధి!

**విజయవాడ,సెప్టెంబర్11:** ఇటీవల పడవ ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి.తరచూ సాంకేతిక కారణాలతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి.ప్రాణం ఎంతో విలువైనది. దాన్ని కాపాడుకునేందుకు ఎన్నో పాట్లు పడుతుంటాం. అంతకుమించి జాగ్రత్తలు కూడా తీసుకుంటాం. కానీ కొందరికి ధనాపేక్షతో ప్రజల పాణాలతో చెలగాటమాడుతుంటారు. అధిక డబ్బు సంపాదనతో పడవల్లో కెపాసిటికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుని, వారి ప్రాణాలనుతీస్తున్నారు.తాజాగా మధ్య ఆఫ్రికా దేశమైన కాంగో లో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘోర పడవ ప్రమాదాల్లో కనీసం 193మంది మరణించారు. వందలాదిమంది గల్లంతయ్యారు. ఈ విషాదకర ఘటన సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం లుకోలీలా ప్రాంతంలోని కాంగో నదిలో దాదాపు 500మంది ప్రయాణీకులతో వెళ్తున్న ఓ పడవలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో పడవ అదుపుతప్పి నదిలో బోల్తా పడింది.ఈ దుర్ఘటనలో 107మంది మరణించగా, 209 మందిని సురక్షితంగా కాపాడినట్లు హ్యూమానిటీస్ వ్యవహారాల మంత్రిత్వశాఖ తన నివేదికలో తెలిపింది.కెపాసిటికి మించి ప్రయాణీకుల వల్లే ప్రమాదాలుకాగా పడవల్లో కెపాసిటి కి మించి ప్రయాణీకులను చేరవేసే ప్రయత్నంలోనే అధికంగా ప్రమాదాలకు గురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అధిక బరువు, రాత్రివేళల్లో ప్రయాణించడం వంటి కారణాల వల్లే ఈ రెండు ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు అక్కడి ప్రభుత్వం మీడియాకు తెలిపింది. అయితే దీన్ని




స్థానిక పౌర సమాజ సంస్థ ఆరోపణలు మరోలా ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని స్థానిక పౌర సమాజ సంస్థ ఆరోపించింది.ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. అసలు పడవలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారు, ఎంతమంది సురక్షితంగా బయటపడ్డారు అనేదానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కాంగోలో రోడ్డు మార్గాలుసరిగా లేకపోవడం వల్ల అక్కడి ప్రజలు నదులు,సరస్సులలో పడవ ప్రయాణాలనుఆశ్రయిస్తుంటారు.అంతేకాక సరైన భద్రతా ప్రమాణాల ను పాటించకపోవడం, ఓవర్లోడింగ్, పడవ నిర్వహణ లోపాల వల్ల తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కాగా మరణించిన వారిలో అధికంగా విద్యార్థులే ఉండడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఆలస్యంగా ఈ విషయం వెలుగులోకి వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

## రష్యాలో భారీ భూకంపం తో సునామీ హెచ్చరికలు




రష్యా తూర్పుతీరంలోని కమ్చత్కా ద్వీపకల్పంలో శనివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్ పై 7.4గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్ జియోలాజికల్ సర్వే (యూఎస్ఎస్) ప్రకటించింది. ఈ శక్తివంతమైన భూకంపంతో అధికారులు సమీప తీరప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసారు. ప్రజలు ఇండ్లలో నుంచి పరుగులుతీస్తూ బయటకు వచ్చారు. భూకంపం సంభవించిన వెంటనే పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం అప్రమత్తమైంది. భూకంప కేంద్రానికి 300 కిలోమీటర్ల పరిధిలోని రష్యా తీర ప్రాంతాలపై ప్రమాదకరమైన అలలు విరుచుకుపడే అవకాశం ఉందని హెచ్చరించింది.భయకంపితులైన ప్రజలు గత జులై నెలలో ఇదే ప్రాంతంలో 8.8 తీవ్రతతో అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించిన విషయం విధితమే. ఆసమయంలో పసిఫిక్ అంతటా సునామీ అలలు ఎగిసిపడటంతో హవాయి నుంచి జపాన్‌తో సహా పలు దేశాలు తీరప్రాంతప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాయి. కాగా శనివారం ఉదయం భూకంపం రావడంతో ప్రజలు భయకంపితులైఇండ్లలో నుంచి బయటికి వచ్చారు.గతంలో మయన్మార్, థాయ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్లలో భారీ భూకంపాలు సంభవించాయి.ఇటీవల ఈ భూకంపాలు పెరిగిపోవడంతో ఎప్పుడేమి జరుగుతుందో తెలియని భయంతో ప్రజలు మనుగడను సాగిస్తున్నారు.భారీ భవంతులు, అపార్ట్మెంట్ల నిర్మాణం కోసం తరచూ భూమి లోతుల్లోకి తవ్వకాలు చేస్తుండడం భూమి ఉపరితలంలూజుగా మారి తరచూ భూకంపాలకు కారణమని భూగర్భ నిపుణులు చెబుతున్నారు.

## రేపే భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:** భారతదేశం,పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్‌కోసం ప్రపంచమంతా ఆత్ర తగా,ఎదురుచూస్తోంది.ఆసియా కప్ 2025లో ఈరెండు అగ్రరాజ్యాల జట్లు సమరానికి ఎదురు కానున్నాయి.ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్ సెప్టెంబర్14,ఆదివారం భారతకాల మానంప్రకా రం రాత్రి8 గంటలకు ప్రారంభం కానుంది. ప్రతి క్రికెట్ అభిమానుడు ఈ కోసం ఎదురు చూస్తున్నాడు.ఈ సారి ఆసియా కప్ 2025 టీ20 ఫార్మాట్లో జరుగుతోంది, అంటే మ్యాచ్ తక్కువ సమయపరిమితిలో,మరింత వేగంగా, ఉత్కంఠభరితంగా సాగనుంది.టీమిండియా ప్రస్తుతం ఐసీసీటీ 20 అంతర్జాతీయర్యాంకింగ్స్ లో నంబర్‌వన్ స్థానంలోఉంది. భారత ఆటగాళ్లు ఉన్నత స్థాయిలో ప్రాక్టీస్ చేస్తున్నారు.తమకు విశేషంగా తెలుసు ఈమ్యాచ్ ఎంత ముఖ్యమో. అయితే, గెలుపు సాధించడం అంత ఈజీ కాదని స్పష్టమైంది. ఎందుకంటే పాకిస్తాన్ జట్టు కూడా ఎంతో శక్తివంతంగా ఉంది. పాకిస్థాన్ ఆటగాళ్లలో కొన్నిఆటలు భారత జట్టుకు సవాళ్లు సృష్టించేలా ఉన్నాయి.ప్రతి ఓవర్, ప్రతి బాల్ గేమ్ ఫ్లోపై ప్రభావంచూపే అవకాశంఉంది.భారత్‌కు సమస్య లు సృష్టించగల పాకిస్తాన్ ఆటగాళ్లు మహ్మద్ హారిస్ ఆసియాకప్‌లో మంచిఫామ్‌లో కనిపిస్తు న్నాడు. పాకిస్తాన్ తరఫున ఈ యువ ఆటగాడు ఒమన్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లోనే అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించాడు.ఈ పాకిస్తానీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేవలం 43 బంతుల్లో 66 పరుగులు చేశాడు. అందులో 7ఫోర్లు,3 సిక్సర్లు ఉన్నాయి.పాకిస్తాన్ తదుపరి మ్యాచ్ భారత్‌తో ఉంది.భారత బౌలర్లు మహ్మద్ హారిస్‌ను త్వరగా అవుట్ చేయకపోతే, ఈ పాకిస్తానీ ఆటగాడు భారత్‌కు పెద్ద సమస్యగా మారవచ్చు.బెస్ట్ ఆల్‌రౌండర్ మహ్మద్ నవాజ్ పాకిస్తాన్‌బెస్ట్ ఆల్‌రౌండర్‌గా చెప్పవచ్చు. యూఏ ఈ,పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్‌మధ్య జరిగిన టీ20 ట్రై సిరీస్‌లో ఈ ఆటగాడు అత్యధిక వికెట్లు తీసుకున్నాడు.నవాజ్ 5 మ్యాచ్‌లలో 17 ఓవర్లు వేసి 10వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్‌లో కూడా అతను30 సగటుతో120 పరుగులు చేశాడు.మ హ్మద్ నవాజ్ ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో 10 బంతుల్లో 19 పరుగులు చేశాడు.భారత్‌తో జరిగే మ్యాచ్‌లో ఈ పాకిస్తానీ ఆటగాడు బ్యాట్ మరియు బంతి రెండింటితోనూ అద్భుతాలు చేయగలడు.సైమ్ అయూబ్‌సైమ్ అయూబ్ గతేడాది కాలంగా పాకిస్తాన్‌కు ఒక ముఖ్యమైన ఆటగాడిగా ఎదిగాడు.ఆసియా కప్‌కు ముందు యూఏఈ,పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగిన ట్రైసిరీస్‌లో ఈ ఆటగాడు 5 మ్యాచ్‌లలో 111 పరుగులు చేశాడు.కానీ అతని అత్యధిక స్కోరు 69. అయూబ్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఇప్పటివరకు 41 మ్యాచ్‌లు ఆడి 816 పరుగులు చేశాడు. టీ20ఐలలో అతని అత్యధిక స్కోరు 98 పరుగులు.అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో,ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో సైమ్ అయూబ్‌బ్యాట్ నుంచి ఒక్కపరుగుకూడారాలేదు.

## బీసీసీఐ అధ్యక్షుడి రేస్ లో ప్రముఖ క్రికెటర్ లు?




**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:**భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)నూతన అధ్యక్షుడి నియామకంపై క్రికెట్ వర్గాల్లో, రాజకీయ వర్గాల్లో చర్చలు వేడెక్కుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ పదవీ కాలం త్వరలో ముగియనున్న నేపథ్యంలో కొత్త అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించబోతున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.బీసీసీఐలో అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ వంటి కీలక పదవులు ప్రతీసారి చర్చనీయాంశాలుగా మారుతాయి. ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉంది.రోజర్ బిన్నీ పదవి ముగియడంతో సహజంగానే ఆయన తర్వాతి వారసుడిపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. మరో రెండు వారాల్లో బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో కొత్త అధ్యక్షుడి పేరును ఖరారు చేసే అవకాశముంది. ముఖ్యంగా, ఎన్నికల ప్రక్రియ లేకుండానే ఏకగ్రీవంగా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీసీసీఐలోని పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం.ఏకగ్రీవ నిర్ణయానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లురాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ల మద్దతు ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించనుంది. ఇప్పటికే బీసీసీఐ నేతలు రాష్ట్ర సంఘాలతో సంప్రదింపులు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం లభిస్తోంది. అసోసియేషన్లు కూడా ఏకగ్రీవ నిర్ణయానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొత్త అధ్యక్షుడి పేరును ఎటువంటి అంతర్గత విభేదాలు లేకుండా ప్రకటించే అవకాశం ఉంది.సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి.బీసీసీఐ ప్రెసిడెంట్ తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది.సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లాఉన్నారు.బీసీసీఐ నయా అధ్యక్షుడి రేసులో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఉన్నారని కూడా ప్రచారం జరిగింది.కానీ ఈ వార్తలను సచిన్ కార్యాలయం ఖండించింది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తి లేదని స్పష్టం చేసింది.తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది.ప్రస్తుతం హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు.2022లో భజ్జీని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది.ఒకవేళ హర్భజన్ సింగ్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైతే.సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత మరో వరల్డ్ కప్ విజేతకు ఈ అవకాశం వచ్చినట్లు అవుతుంది.హర్భజన్ సింగ్ టీమిండియా గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్,2011 వన్డే ప్రపంచకప్ గెలిచి జట్లలో సభ్యుడు.వెస్ట్ జోన్‌కు చెందిన వారికిహర్భజన్ సింగ్‌తో పాటు బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్,63 ఏళ్ల కిరణ్ మోరె కూడా ఉన్నట్లు తెలుస్తోంది.వెస్ట్ జోన్‌కు చెందిన అవకాశం దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది.కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్.రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆయన సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. 2019లో యూఏస్ క్రికెట్‌కు తాత్కాలిక కోచ్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు.

## ఇంగ్లాండ్ రికార్డులతో 300 దాటిన విజయం



ఇంగ్లాండ్, మ్యాన్‌చెస్టర్‌లో జరిగిన రెండో గి20ιలో దక్షిణాఫ్రికాపై 304/2 పరుగులు సాధించింది. ఇది ఇంగ్లాండ్ పురుషుల గి20ι చరిత్రలోనే అత్యధిక స్కోరు.ప్రపంచవ్యాప్తంగా ఇది మూడవ అత్యధిక గి20ι స్కోరు. జింబాబ్వే 344/4 (గాంబియాపై,2024), నేపాల్ 314/3 (మంగోలియాపై, 2023) మాత్రమే ముందున్నాయి.ఫిల్ సాల్ట్ అద్భుత శతకంఫిల్ సాల్ట్ 141.పరుగులు సాధించి ఇంగ్లాండ్ తరపున గి20ι క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు తన గత రికార్డు (119 పరుగులు, వెస్టిండీస్‌పై, 2023) ను అధిగమించాడు. ఇది పురుషుల చరిత్రలో ఏడవ అత్యధిక వ్యక్తిగత స్కోరు మరియు దక్షిణాఫ్రికాపై వచ్చిన అత్యధిక స్కోరు.బౌండరీల వర్షం ఇంగ్లాండ్ బ్యాటర్లు మొత్తం 228 పరుగులు బౌండరీల ద్వారా సాధించారు.ఇది చరిత్రలో మూడవ అత్యధికం.జింబాబ్వే 282 బౌండరీ పరుగులు (గాంబియాపై),భారత్ 232 బౌండరీ పరుగులు (బంగ్లాదేశ్‌పై) సాధించాయి.ఇంగ్లాండ్ 30 ఫోర్లు, 18 సిక్సులు కొట్టి మొత్తం 48 బౌండరీలు సాధించింది. ఇది గి20ι చరిత్రలో రెండవ అత్యధిక బౌండరీలు.భారీ విజయంఇంగ్లాండ్ 146 పరుగుల తేడాతో గెలిచింది. ఇది వారి గి20ι చరిత్రలోనే అతిపెద్ద విజయం.దక్షిణాఫ్రికాకు మాత్రం ఇది అత్యధిక పరాజయ తేడా.పూర్తి సభ్య దేశాల మధ్య గి20ιలో ఇది మూడవ అతిపెద్ద విజయ తేడా. భారత్ 168 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై (2023), 150 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై (2024) గెలిచింది.మ్యాన్‌చెస్టర్‌లో రన్ రికార్డుఇంగ్లాండ్‌దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో కలిపి 462 పరుగులు వచ్చాయి.ఇది ఇంగ్లాండ్‌లో జరిగిన గి20ι మ్యాచ్‌లలో అత్యధికం. ప్రపంచవ్యాప్తంగా ఇది ఎనిమిదవ అత్యధిక పరుగుల సమాహారం.సాల్ట్ శతకం వేగంసాల్ట్ తన శతకం కేవలం 39 బంతుల్లో పూర్తి చేశాడు.ఇది ఇంగ్లాండ్ తరపున వేగవంతమైన శతకం. గత రికార్డు లియామ్ లివింగ్‌స్టోన్ (42 బంతులు,పాకిస్తాన్‌పై, 2021) పేరిట ఉంది.దకిణాఫ్రికా బౌలర్ల దారుణ గణాంకాలురబాడా (70),మార్కో జాన్సెన్ (60),లిజాడ్ విలియమ్స్ (62)ఈ ముగ్గురు బౌలర్లు ఒక్కో ఇన్నింగ్స్‌లో 60 కంటే ఎక్కువ పరుగులు ఇచ్చారు. పురుషుల గి20 క్రికెట్ చరిత్రలో ఇది తొలి సంఘటన.రబాడా 70 పరుగులు ఇచ్చి దక్షిణాఫ్రికా తరపున చరిత్రలో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గానిలిచాడు.అతడు ఒకే మ్యాచ్‌లో మూడు వేర్వేరు ఓవర్లలో 20+ పరుగులు ఇచ్చిన తొలి బౌలర్ కూడా అయ్యాడు.సాల్ట్ రికార్డులుసాల్ట్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 4 శతకాలు కొట్టాడు. రోహిత్ శర్మ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ (తలా 5) మాత్రమే ముందున్నారు. సూర్యకుమార్ యాదవ్ కూడా 4 శతకాలతో సమానంగా ఉన్నాడు.